

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం

fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-3-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 30 పేజీలు: 8+16 వెల: 6.50


బిజెపి అధ్యక్ష రేసులో హేమాహేమీలు

చందమామపై 'బ్లూ ఘోస్ట్'

5



ఆదివారం ఎస్‌ఎల్‌బిసి టన్నెల్‌లో వెలికితీత పనులను సిఎం రేవంత్‌కు వివరిస్తున్న అధికారులు. చిత్రంలో మంత్రులు ఉత్తమ్ కుమార్, జూపల్లి కృష్ణారావు తదితరులు

# వెలికితీతకు రోబోలను వాడండి

## మరో రెండు, మూడు రోజుల్లో ఆపరేషన్ పూర్తి

### ప్రమాదంలో చిక్కుకున్నవారి కుటుంబాలను ఆదుకుంటాం

### ఎస్‌ఎల్‌బిసి పనుల్లో గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం

### సొరంగంలోకి స్వయంగా వెళ్లి సహాయక చర్యలను పరిశీలించిన సిఎం రేవంత్

**మహబూబ్‌నగర్ బ్యూరో, నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 2, ప్రభాత వార్త:** తెలంగాణ ఏర్పడిన తరువాత గత ప్రభుత్వం ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పనుల విషయంలో నిరక్ష్యంల్ల వహించిందని, టన్నెల్ పనులు చేసే సంస్థకు గత ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. నాగర్‌కర్నూలు జిల్లా దోమల పెంట వద్ద ఎస్‌ఎల్బీసీ టన్నెల్ ప్రమాద ఘటనను సీఎం సందర్శించారు. డిప్యూటీ సీఎం బట్టి మంత్రులతో కలిసి టన్నెల్ లోపలికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. విద్యుత్ బకాయిలు చెల్లించలేదని విద్యుత్ నిలిపివేశారని, విద్యుత్ లేకపోవడంతో టన్నెల్ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయనితెలిపారు, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రతీష్ఠాత్మక ప్రాజెక్టు పనులను పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టిందని, సంస్థకు బిల్లులు చెల్లించి, సాంకేతిక నిపుణులతో చర్చించి సమస్యలు పరిష్కరించామన్నారు. మిషనరీకి సంబంధించి స్పేర్ పార్ట్స్ అమెరికానుంచి తెప్పించామని, పనులను వేగంగా పూర్తిచేసి, నల్లగొండ నీటి సమస్యకు శాశ్వత

>>2



వనపర్తి సభలో అభివాదం చేస్తున్న సిఎం రేవంత్

## బిఆర్‌ఎస్, బిజెపి ఒక్కటే..

### వాళ్లకు ఆడబిడ్డలు సలాకితో వాతపెట్టాలి

### వనపర్తి సభలో సిఎం రేవంత్‌రెడ్డి ఫైర్

2



నల్లగొండలో సిద్ధమైన కౌంటింగ్ కేంద్రాలు



కరీంనగర్‌లో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న అధికారులు

## ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేడే

### నల్లగొండ, కరీంనగర్‌లో కౌంటింగ్ కేంద్రాలు

### మూడు షిఫ్టుల్లో లెక్కింపు ప్రక్రియ.. భారీ బందోబస్తు ఏర్పాటు


**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఫిబ్రవరి 27న జరిగిన వరంగల్ -ఖమ్మం- నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్తానానికి అలాగే కరీంనగర్ -మెదక్ -ఆదిలాబాద్ -నిజామాబాద్ పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఈఎన్నికల ఓట్లలెక్కింపు నేడు(సోమవారం) జరగనుంది. ఓట్ల లెక్కింపుకి సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపును ప్రారంభించనున్నారు. నల్గొండ- వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల లెక్కింపును నల్లగొండలో నిర్వహించనున్నారు. ఓట్ల లెక్కింపు కోసం సిబ్బందికి శనివారమే శిక్షణను నిర్వహించారు. ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుంచి చివరి వరకు అప్రమత్తంగా ఉండాలని కౌంటింగ్ సిబ్బందిని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నల్లగొండ కలెక్టర్ అయిన ఇలాత్రిపాఠి ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులను ఏజెంట్ల ఎదురుగా సీల్ తీయడం, సంబంధిత ఫారాలలో సంతకాలు తీసుకోవాలని చెప్పారు.

>>2

## 'గీత' దాటుతున్న హైకోర్టులు!

### సుప్రీం కోర్టు ఆగ్రహం

### పరిధిని ఉల్లంఘించడం సరికాదంటూ వ్యాఖ్య



**న్యూఢిల్లీ, మార్చి 2:** దేశంలోని కొన్ని హైకోర్టుల తీరుపై సుప్రీంకోర్టు మరోసారి అసహనం వ్యక్తం చేసింది. కోర్టులు తమ అధికార పరిధిని దాటిపోతున్నాయని, ఇది సరైన విధానం కాదని కోర్టు ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. గతంలో ఎన్నిసార్లు ఈ విషయం ప్రస్తావించినప్పటికీ, హైకోర్టులు దీనిని పట్టించుకోలేదని సుప్రీం కోర్టు అసహనం వ్యక్తంచేసింది. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో కేసుకు సంబంధించినది. అలహాబాద్ హైకోర్టు, ఒక వ్యక్తి మేలు కోసం రూ.5 లక్షలు పరిహారం చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం పై సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. హైకోర్టు ఇచ్చిన ఆ ఉత్తర్వులను తిరస్కరించమని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో, వ్యక్తి జిల్లా కోర్టు ద్వారా విడుదలైన తర్వాత హైకోర్టు అతని పెండింగ్ బెయిల్ దరఖాస్తుపై విచారణ జరిపింది. దరఖాస్తుకు ఇకపై ప్రామాణికత ఉండదని వెల్లడించారు. అయితే ఒకసారి వ్యక్తి విడుదలైపోతే ఆ తర్వాత బెయిల్ దరఖాస్తుకు ఏవీ విలువ ఉండదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఈ వ్యవహారం పై విచారణ జారీ చేయడం తగదని సుప్రీంకోర్టు హైకోర్టుకు సూచించింది. జస్టిస్ సంజయ్ కరోల్ మరియు జస్టిస్ మన్మోహన్ ధర్మాసనం హైకోర్టు జోక్యం చేసుకోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసారు. ఒకసారివ్యక్తి విడుదలైపోతే, బెయిల్ దరఖాస్తుకు ఇకపై విలువ ఉండదని వెల్లడించారు. కోర్టు ఇందులోని తప్పులు పరిశీలించి, మరింతగా జోక్యం చేసుకోవద్దని సూచించారు.

>>2



## కివీస్‌పై భారత్ విజయభేరి

### 44 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ఓటమి

**దుబాయి, మార్చి 2:** ఛాంపియన్స్ ట్రోఫీలో లీగ్‌దశను టీమిండియా అధిగమించింది. సెమీస్ చేరిన భారత్‌జట్టు ఆదివారం న్యూజిలాండ్‌తోజరిగిన మ్యాచ్‌లో 44 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈగెలుపుతో గ్రూప్-ఎలో అగ్రస్తానంలో నిలిచింది. మంగళవారం నాలుగోతేదీ జరిగే తొలి సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాతో తలపడుతుంది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లనష్టానికి 249 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో భారత స్పిన్నర్ల ధాటికి న్యూజిలాండ్ 45.3ఓవర్లలో 205 పరుగులకే కుప్పకూలింది. కేన్ విలియమ్సన్ 81 పరుగులుచేసి ఒక్కడే పోరాటం సాగించాడు. మిచెల్‌శాంట్నర్28, విల్‌యంగ్ 22,

>>2

## సిఎం, డి.సిఎం నేడు ఢిల్లీకి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి2:** ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సోమవారం ఢిల్లీ వెళ్లనున్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు,ప్రాజెక్టులపై కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అయితే, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులగణన సర్వే చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సర్వే ఆధారంగా ఎస్సీ వర్గీ వర్గీకరణ చేయడంతో పాటు బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కీలకంగా మారాయి. బీసీ రిజర్వేషన్ల బిల్లును త్వరలో మొదలయ్యే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి.. ఆమోదముద్ర వేసేందుకు సర్కార్‌నిర్ణయం తీసుకుంది. అనంతరం ఆబిల్లుకు చట్టబద్దత కల్పించేందుకు రేవంత్ ప్రభుత్వం పావులు కదుపుతోంది. ఈ క్రమంలో మార్చ్ 10న ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాల్లో బిల్లుకు ఆమోదం తెలిపేలా ప్రధాని మోడీని,పలువురు కేంద్ర మంత్రులను, ఇతరపార్టీల నేతలను సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి కలిసి ప్రత్యేక వినతి చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ బిల్లు లెక్క తెలితేనే దీని ఆధారంగా స్థానిక సంస్థ ఎన్నికలకు వెళ్లేలా ప్రణాళికను రేవంత్ ప్రభుత్వం సిద్ధం చేస్తోంది.

# అస్మదీయులా! తస్మదీయులా?

### విహెచ్ నివాసంలో జరిగిన సమావేశంపై కాంగ్రెస్ అధిష్ఠానం ఆగ్రహం

### అక్కడ భేటీ అయిన నేతల పాత్రపై మీనాక్షి నటరాజన్ ఆరా

### విపక్ష నేతలతో కలిసి ప్రభుత్వంపై విమర్శలు చేయడమేమిటని ప్రశ్న



**హైదరాబాద్,మార్చి 2,ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీలో రోజుకో వివాదం పురుడుపోసుకొని అధిష్ఠానంకు అసహనం కలిగిస్తోంది. గాంధీ కుటుంబానికి నిమ్మినబంటుగా ఉండే మాజీ ఎంపి,పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు ఇంట్లో శనివారం జరిగిన మున్నూరు కాపు నేతల సమావేశంపై కాంగ్రెస్ అధిష్ఠానం తీవ్ర ఆగ్రహంతో ఉంది.ప్రభుత్వంలో తమకు ప్రాధాన్యత తగ్గిస్తున్నారని మున్నూరు కాపులం ఏకమై కాంగ్రెస్‌కు ప్రాధాన్యత తగ్గించటం అనివార్యం అని నేతలు తీర్మానించుకున్నట్టు అదిష్టానంకు ఉప్పు అందడంతో ఈ సమావేశంను అత్యంత సీరియస్ తీసుకొన్నట్లు తెలిసింది. విపక్షనేతలతో ప్రభుత్వంపై విమర్శలు చేయించడంపై సీనియర్ కాంగ్రెస్ నేత విహెచ్,విప్ ఆదిశ్రీనివాస్‌ల పాత్రపై కాంగ్రెస్ అధినాయకత్వం ఆరా తీస్తోన్నదని కాంగ్రెస్ శ్రేణులు చర్చించుకుంటున్నారు. కులగణనలో ఉద్దేశ్యపూర్వకంగానే మున్నూరుకాపుల జనాభాను తక్కువగా చేసి చూపించాడానికోసం, తప్పులతడక లెక్కలను రూపొందించారని అందులో పాల్గొన్న వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు.హైదరాబాద్ అంబర్‌పేటలోని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వీ హనుమంతరావు నివాసంలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్,బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన మున్నూరు కాపు ప్రజాప్రతినిధులు,నాయకులు గంగుల కమలాకర్,వద్దిరాజు రవిచంద్ర, కె.లక్ష్మణ్,రాష్ట్ర సలహాదారు కె.కేశవరావు,జోగురామన్న, దానం నాగేందర్, విప్ ఆదిశ్రీనివాస్ వంటి ప్రముఖులు హాజరైన సమావేశంలో వక్తలు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మున్నూరుకాపులను అసలు పరిగణనలోకే తీసుకోవడం లేదని బిఆర్ఎస్ పాలన కాలంలో కెసిఆర్ మున్నూరు కాపులను రెండుసార్లు మంత్రి వర్గంలోకి తీసుకొన్నారని ఈ ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇవ్వడంలేదని అసంతృప్తిని వ్యక్తం చేశారని కొంత మంది కాంగ్రెస్ నేతలు అదిష్ఠానంకు సమాచారంఅందించినట్లు తెలిసింది. తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ మీనాక్షినటరాజన్ ఈ విషయం తెలియడంతో విపక్షాలతో కలిసి మీటింగ్ పెట్టించి సీనియర్ నాయకుడి ఇంట్లో కాంగ్రెస్‌ను తిట్టించడమేంటని, ఆ సమావేశంకు విప్ ఆది శ్రీనివాస్ కూడా హాజరుకావడం ఏంటని సీరియస్ అయినట్లు తెలిసింది. ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తున్న బిసి కులగణన చేసినందకు అభినందించాల్సిందిపోయి విమర్శలు చేయడం ఏంటని ఆమె ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ ఇలాంటి సమావేశాలను లీడ్ చేయడమేంటి దానికి ప్రతిపక్షాలను పిలవడమేంటని మీనాక్షి నటరాజన్ ప్రశ్నించినట్లుతెలిసింది. విప్ ఆదిశ్రీనివాస్‌కు షోకాజ్ నోటిసులు ఇచ్చేందుకు అన్ని అంశాలపై దృష్టిసారించినట్లు పార్టీలోని నాయకులు చర్చించుకొంటున్నారు. సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేతలు తక్షణమే సంజాయిషీ ఇచ్చుకోవాలని ఆమె మండిపడ్డట్టు తెలిసింది. ఇప్పటికే కులగణపై తీవ్ర వ్యతిరేక వ్యాఖ్యల చేయడంతో పాటు అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన

>>2



ఆదివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు. చిత్రంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే పైడిరాకేశ్ రెడ్డి

# రెండున్నరేళ్లలో మామునూరు పూర్తి

### స్పష్టం చేసిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

### గత పదేళ్లలో 74 నుంచి 150కి పెరిగిన ఎయిర్‌పోర్టులు

### వరంగల్‌తో పాటు భద్రాచలం, నిజామాబాద్, ఆదిలాబాద్‌కు కూడా త్వరలో విమాన సేవలు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (ముషీరాబాద్), మార్చి 2, ప్రభాతవార్త:** రెండున్నర సంవత్సరాలలో మామునూరు విమానాశ్రయం పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమాన శాఖామంత్రి కే.రామ్మోహన్‌నాయుడు స్పష్టం చేశారు. ఆదివారం కవాడిగూడలోని సీజీవో టవర్స్‌లోని కేంద్ర సముదాయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన కేంద్ర బొగ్గు గనుల శాఖామంత్రి జి.కిషన్‌రెడ్డితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ వరంగల్ (మామునూరు) ఎయిర్‌పోర్ట్ క్లియరెన్స్ శుభవార్తను తెలంగాణ ప్రజలతో పంచుకోవటం సంతోషంగా ఉందని అన్నారు. మోదీ ప్రధాని అయిన తరువాత విమాన రంగంలో ఓ విప్లవం మొదలయిందని, గత పదేళ్లల్లో దేశంలో విమానాశ్రయాల సంఖ్య 74 నుండి 150కి పెరిగిందని తెలిపారు. మామునూరు విమానాశ్రయం క్లియరెన్స్ రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ అని,అది ఇప్పుడు నా హయాంలో నెరవేరటం ఎంతో ఆనందంగా ఉందనిఅన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేస్తే విమానాశ్రయం పనులు వేగవంతం అవుతాయని, శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఎన్‌ఓసీ తీసుకుని క్లియరెన్స్ ఇచ్చామని తెలిపారు. విమానాశ్రయం ఏర్పాటుతో ఆ ప్రాంత రూపురేఖలు మారిపోతాయని, వరంగల్‌లో టెక్స్టైల్స్‌కి, విద్యారంగానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని, విమానాశ్రయంతో ఆ ప్రాంత అభివృద్ధి వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ వరంగల్ విమానాశ్రయాన్ని ఉడాన్

>>2

## ఒకే సారి రిజిస్ట్రేషన్, రెగ్యులరైజేషన్

### ఎల్‌ఆర్‌ఎస్ అప్లికేషన్లపై సర్కార్ కీలక నిర్ణయం

### జోనల్ ఆఫీసుల్లో హెల్ప్ డెస్కుల ఏర్పాటు



**హైదరాబాద్, మార్చి 2ప్రభాతవార్త:** అనధికారిక లేఅవుట్లలో ప్లాట్ల క్రమబద్ధీకరణ ఎల్ఆర్ఎస్ ఓటీఎస్ పథకంలపై సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఒకేసారిరిజిస్ట్రేషన్, రెగ్యులరైజేషన్ చేయాలని భావిస్తున్నారు. ఈ మేరకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇక ఎల్ఆర్ఎస్, ఓటీఎస్ పథకంపై అవగాహన కల్పించేందుకు సర్కార్ జోనల్ ఆఫీసుల్లో ప్రత్యేకంగా హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేస్తుంది. తెలంగాణలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అనుమతి లేని, చట్టవిరుద్ధమైన లే ఔట్ల క్రమబద్ధీకరణకు రేవంత్ సర్కార్ అవకాశం కల్పించిన సంగతి తెలిసిందే. 2020 ఆగస్టు 26 కంటే ముందు రిజిస్టర్ చేసిన లే ఔట్లకు మాత్రమే లిళిళీ వర్తిస్తుందని తెలిపింది. అదే ఏడాది అక్టోబర్ 15లోపు

>>2

## మేడిగడ్డ ఏడో బ్లాక్‌ను పునర్నిర్మించాలి



### ప్లానింగ్, నిర్వహణ అంతా లోపభూయిష్టమే..

### ఎన్‌డిఎస్‌ఎ నివేదిక

**హైదరాబాద్,మార్చి 1,ప్రభాతవార్త:** సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్‌కు అక్రిడేటెడ్ వ్యవస్థను ఏర్పాటు చేసి అది జారీ చేసే ధృవీకరణలు మాత్రమే కేంద్రజలసంఘం పరిగణలోకి తీసుకొని బ్యారేజిలు,డ్యామ్‌ల నిర్మాణంకు అనుమతులు ఇవ్వాలని చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలోని ఎన్‌డిఎస్‌ఎ సాంకేతిక నిపుణుల కమిటీ సిఫార్సు చేసినట్లు తెలిసింది. మేడిగడ్డ బ్యారేజీకి చెందిన ఏడోబ్లాక్‌ను పూర్తిగా తొలగించి అక్కడి భూభౌతిక పరిస్థితికి అనుగుణంగా మళ్లీ నిర్మిస్తే బ్యారేజి భద్రతకు ఏలాంటి అనుమానం ఉండదని చంద్రశేఖర్ అయ్యర్ కమిటి అభిప్రాయం వ్యక్తంచేస్తూ నివేదిక రూపొందించిందని తెలిసింది. 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ పియర్స్‌దెబ్బతినడంతో బ్యారేజి కుంగిపోయింది.ఈ బ్లాకును మళ్లీ నిర్మించేందుకు అవసరమైన డిజైన్‌ను రూపొందించే బాధ్యతను కేంద్ర జల సంఘానికి అప్పగించాలని సూచించారని ప్రచారం జరుగుతోంది. అత్యంత ప్రధాన సూచన అమలులోకి వస్తే భవిష్యత్‌లో అక్రిడేటెడ్ సీడీవోలు ఇచ్చే సర్టిఫికెట్లను మాత్రమే జలసంఘం పరిగణనలోకి తీసుకొంటుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.మేడిగ్డపై ఎన్‌డిఎస్‌ఎ నిపుణుల కమిటి

>>2

